ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 18.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో సుపరిపాలన, సాంకేతికతలను వినియోగించుకుంటూ తమ ప్రభుత్వం గ్రామీణ సాధికారతను పెంచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. కోల్ కతాలోని ఆర్ జీకర్ వైద్య కళాశాలకు చెందిన ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార,హత్య కేసులో సంజయ్ రాయ్ ను దోషిగా నిర్ధారిస్తూ కోల్ కతా స్థానిక కోర్టు తీర్పు వెలువరించింది.
3. ఇరాన్‌లోని టెహ్రాన్‌లోని సుప్రీంకోర్టు భవనంలో ఈరోజు జరిగిన కాల్పుల్లో ఇద్దరు న్యాయమూర్తులు మరణించారు.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

---------------------------------------

**PM**

దేశంలో సుపరిపాలన, సాంకేతికతలను వినియోగించుకుంటూ తమ ప్రభుత్వం గ్రామీణ సాధికారతను పెంచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ చర్య

గ్రామీణ భూముల డిజిటలీకరణ అనేది మన దేశంలో వ్యవసాయ భవితవ్యాన్ని ఎలా పునర్ నిర్మిస్తుందో మైగౌవ్ ఇండియా సామాజిక మాధ్యమ పోస్ట్ లో పంచుకుంటూ ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఇది భూ వివాదాలను తగ్గించి భూ నిర్వహణను మెరుగుపరిచిందని, గ్రామీణ ప్రజల్లో సాధికారతను, పారదర్శకతను తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ భవితవ్యాన్ని నిర్మించేందుకు భూ యాజమాన్య హక్కులను గ్రామీణ ప్రజలు సులభంగా పొందేందుకు కూడా ఈ చర్య దోహదపడిందని నరేంద్రమోదీ తెలిపారు.

**NSD**

---------------------------

**PM-SVAMITVA SCHEME**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా SVAMITVA పథకం కింద 65 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ పంపిణితో దేశ గ్రామీణ సాధికారత, పాలనలో ఒక మైలురాయిని అధిగమించినట్టు అవుతుందని ప్రధానమంత్రి తెలిపారు. పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోని 50 వేలకు పైగా గ్రామాలలో ఆస్తి కార్డులను ప్రధానమంత్రి పంపిణీ చేశారు. గ్రామీణ భారతదేశంలో ఆర్థిక పరివర్తనను ముందుకు తీసుకెళ్లడం ఈ పథకం లక్ష్యంగా, అధునాతన డ్రోన్ సర్వే సాంకేతికత ఉపయోగించి గృహాలకు హక్కుల రికార్డును అందించడం ద్వారా దేశ గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధిని పెంచడానికి 2020లో స్వామిత్వ పథకం ప్రారంభమైంది.

**NSD**

---------------------------

**RG KAR VERDICT**

కోల్ కతాలోని ఆర్ జీకర్ వైద్య కళాశాలకు చెందిన ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార,హత్య కేసులో సంజయ్ రాయ్ ను దోషిగా నిర్ధారిస్తూ కోల్ కతా స్థానిక కోర్టు తీర్పు వెలువరించింది. భారతీయ న్యాయ సంహితలోని అత్యాచారం, హత్యకు సంబంధించిన సెక్షన్ల కింద ఆసుపత్రిలో సివిల్ వాలంటీర్ గా పని చేసిన సంజయ్ రాయ్ ని సిల్దా లోని అధనపు జిల్లా సెషన్ కోర్టు దోషిగా తేల్చింది. కాగా నిందితుడికి కోర్టు ఎల్లుండి శిక్ష ఖరారు చేయనుంది. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్ కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాలోని సెమినార్ హాల్ లో మరణించిన ట్రైనీ డాక్టర్ కేసుకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐ ధర్యాప్తు చేసింది.

**NSD**

--------------------------------------

**IRAN-JUDGE KILLED**

ఇరాన్‌లోని టెహ్రాన్‌లోని సుప్రీంకోర్టు భవనంలో ఈరోజు జరిగిన కాల్పుల్లో ఇద్దరు న్యాయమూర్తులు మరణించారు. మరో న్యాయమూర్తి గాయపడ్డారు. కాల్పులు జరిపిన వెంటనే దాడి చేసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. దాడికి గల కారణం ఇంకా తెలియరాలేదు. దుండగుడికి సుప్రీంకోర్టులో ఎలాంటి పెండింగ్ కేసు లేదని, ఇద్దరు న్యాయమూర్తుల నేతృత్వంలోని శాఖల కక్షిదారు కూడా కాదని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

**NSD**

-------------------

**MUMBAI-TRANSPORT**

ముంబైలో ఒకే టికెట్ పై  మెట్రో, మోనో రైల్, బబర్బన్ రైల్,ఎంఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఈరోజు ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఈ అప్లికేషన్ ద్వారా ప్రయాణికులు తమ మార్గాన్ని ఎంచుకొని, సురక్షితంగా గమ్యం చేరగలుగుతారని  ఆయన వివరించారు.  రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో చర్చల అనంతరం ముఖ్యమంత్రి ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడుతూ,  ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం  సమీప రైల్వే  స్టేషన్, ప్రజా రవాణా వ్యవస్థ సమాచారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ నూతన రవాణా సదపాయం  ముంబై మహానగరంలో లక్షలాది మంది ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని ఫడ్నవీస్ విశ్వాసం  వ్యక్తం చేశారు.

**NSD**

------------------------

**INDIA-US MOU**

నేర పరిశోధనల్లో భాగంగా సైబర్ ముప్పు ఇంటెలిజెన్స్, డిజిటల్ ఫోరెన్సిక్ లలో సహకారం, సమాచార భాగస్వామ్యం పై అమెరికా, భారత్ లు ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, అమెరికా హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ ఉప కార్యదర్శి కృష్టి క్యానగల్లో వాషింగ్టన్ డిసిలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రందీర్ జైస్వాల్ తెలిపారు.

**NSD**

-------------------

**CM**

తెలంగాణ పురోభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రానికి వివిధ రంగాల్లో సహకారం అందించాలని సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆ దేశ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ తో సమావేశం అయింది. తెలంగాణలో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను రేవంత్ రెడ్డి బృందం వారికి వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను ముఖ్యమంత్రి బృందం సింగపూర్ వాణిజ్య మంత్రికి వివరించారు. కాగా...... తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే తెలంగాణ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని గ్రేస్ ఫు హైయిన్ హామీ ఇచ్చారు. ఇదిలా వుండగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ తో ప్రత్యేక చర్చ నిర్వహించారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఆ అసోసియేషన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**PN**

--------------------

**MOU**

మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో 3 వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సింగపూర్ లోని ఎస్టీటీ ప్రపంచ గ్లోబల్ సెంటర్లు తెలంగాణ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ లో ఆర్టీఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత రెడీ డెటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. ఏఐ, డేటా సెంటర్లలోని ప్రత్యేకమైన లీగ్ లో హైదరాబాద్ చేరుతుంది.

**PN**

---------------------

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 118వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, ఐ అండ్ బి మంత్రిత్వశాఖ YouTube ఛానెల్‌లలో కూడాప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఈకార్యక్రమం అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని రేపు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

------------------------

**O S O P**

రైల్వే మంత్రిత్వ శాఖ ప్రారంభించిన వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ (OSOP) కార్యక్రమంలో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే కొత్తగా ప్రారంభించిన చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ లో ఒక (OSOP) స్టాల్, ట్రాలీ స్టాండ్ ను ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ సభ్యులకు కేటాయించింది. ఈ స్టాల్ లో ట్రాన్స్ జెండర్లు చేతితో తయారు చేసిన తిను బండారాలు, జుట్ బ్యాగులు, సబ్బుల వంటి వస్తువులను అమ్మకానికి ఉంచుతారు. ఈ కార్యక్రమం స్థానిక వస్తువుల అమ్మకానికి మార్కెట్ ను కల్పిస్తూ, సమాజంలోని అణగారిన వర్గాలకు అదనపు ఆదాయ అవకాశాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా 205 రైల్వే స్టేషన్లలో ఈ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

**PN**

-----------------------------

**BCCI- ICC SQUAD**

రాబోయే ఛాంఫియన్స్ ట్రోఫి 2025 వన్డే సిరీస్ కు గాను 15 మంది సభ్యులు గల జట్టును బీసీసీఐ ఈ రోజు ప్రకటించింది. ఈ జట్టులో కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ ఉన్నారు. ఫిబ్రవరి 6, 9, 12వ తేదీలలో జరిగే ఇంగ్లాండ్ తో జరిగే మూడు వన్డేల సిరీస్ ను ఈ జట్టుతో ఆడనుంది. అలాగే ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ ఏ లో భారత్ ఉంది. మొట్ట మొదట ఫిబ్రవరి 20న భారత్, బంగ్లాదేశ్ తో ఆడుతుంది. తర్వాత ఫిబ్రవరి 23న పాకిస్తాన్ తో తలపడుతుంది. మార్చి 2న న్యూజిలాండ్ తో ఆడుతుంది. భారత్ అన్ని మ్యాచ్ లను దుబాయ్ లోనే ఆడనుంది.

**NSD**

---------------------------

**DAY IMD-WEATHER**

పంజాబ్, హర్యానా, చండీగఢ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు, రాత్రి వేళల్లో దట్టమైన పొగ మంచు ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కేరళ, మాహే ప్రాంతాల్లో రేపటి వరకు వర్షపాతం కొనసాగుతుందని కూడా ఆ శాఖ తెలిపింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్, పడమటి ఉత్తరప్రదేశ్ ప్రాంతాల్లో వచ్చే వారం చెదురు మదురు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**PARAS** **DP-I**
**18.01.2025**
**DAY-PM-SVAMITVA (EARLY)**

Prime Minister Narendra Modi today distributed over 65 lakh property cards under the SVAMITVA Scheme to property owners through video conferencing. The property cards have been distributed in over 50 thousand villages across ten states and two Union Territories.

SVAMITVA scheme aims to provide property owners in village Abadi areas with a Record of Rights. The Svamitva scheme was launched in 2020 to enhance the economic development of rural India by providing a Record of Rights to households through advanced drone technology for surveying. It also facilitates property monetization, enables access to institutional credit through bank loans, reduces property-related disputes, and supports better property assessments and property tax collection in rural areas. The drone surveys have been completed in over three lakh 17 thousand villages

so far, covering 92 per cent of the targeted areas. Nearly two crore 25 lakh property cards have been prepared for more than one lakh 50 thousand villages. The scheme has reached full saturation in Puducherry, Andaman and Nicobar Islands, Tripura, Goa, Uttarakhand, and Haryana. The Drone surveys have also been completed in Madhya Pradesh, Uttar Pradesh, Chhattisgarh, and several Union Territories.

**<><><>Bhupendra/1249**

**PARAS DP-I**
**18.01.2025**

**INDIA-US MOU**

India and USA has signed a Memorandum of Understanding (MoU) to enhance cooperation and information sharing on cyber threat intelligence and digital forensics in criminal investigations. In a social media post, Ministry of External Affairs Spokesperson, Randhir Jaiswal said that the MoU was signed by Ambassador of India to the US, Vinay Mohan Kwatra and Acting U.S. Deputy Secretary of Homeland Security Kristie Canegallo in Washington DC.

**<><><>SUMIT/1227**

**PARAS DP-I**
**18.01.2025**
**DAY IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast Dense Fog conditions during night hours in parts of Punjab, Haryana, Chandigarh, Rajasthan, Uttar Pradesh and Uttarakhand today. The IMD said, heavy rainfall is expected over Tamil Nadu, Puducherry, Karaikal, Kerala and Mahe till tomorrow. It also said that gradual rise in temperature by 2-3 degree Celsius can be witnessed over Gujarat region during the next 24 hours. The Weather department advised the fishermen not to venture into Comorin area and adjoining Gulf of Mannar till tomorrow.

According to IMD, Scattered rainfall is also expected over Punjab, Haryana, Delhi, North Rajasthan and West Uttar Pradesh during the start of the next week.

**<><><>SUMIT/1253**

**PARAS :: LAXMI DP-I**
**18.01.2025**
**MUMBAI-TRANSPORT**

Maharashtra Chief Minister Devendra Fadnavis has announced the development of a single platform for transport in Mumbai. Speaking to the media after a meeting with Railway Minister Ashwini Vaishnaw in Mumbai today, Mr. Fadnavis explained that this platform will allow people to plan their journey using a single ticket across metro, monorail, BEST buses, MSRTC buses, and suburban railways. Commuters will be able to plan their route through an application, where Artificial Intelligence will provide information on the nearest station and available public transport options. Mr. Fadnavis expressed confidence that this new platform will facilitate seamless travel for lakhs of commuters in Mumbai.

**<>C PRARTHNA/ANKITA APTE/MUMBAI/MAIL/1350 hrs.**

**MANN KI BAAT**:

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani tomorrow. It will be the 118th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. The Telugu version of Mann Ki Baat will be rebroadcast in two Telugu States across all stations at 8 PM. 07

NSD

**C M** :

Chief Minister Revanth Reddy urged Singapore to partner with his State in various sectors to realise the goals of 'Telangana Rising'. The Chief Minister, who is leading a delegation on a visit to Singapore, today met Sustainability and Environment Minister, and in-charge Trade Minister, Grace Fu Hai Yien. The two sides held wide-ranging discussions for partnership in several areas, according to Chief Minister's Office. The delegation, including IT Minister Sridhar Babu and officials showcased the unmatched investment opportunities in Telangana in several areas, including urban planning and infrastructure, water management, skills development, sports, semi-conductors, manufacturing, environment and

sustainability sciences and technology. Minister Yien, assured Chief Minister that Singapore would consider his invitation to partner with Telangana in making the goals of Telangana Rising a reality and success. Meanwhile, Minister Sridhar Babu had an interaction with the Singapore Semiconductor Industry Association (SSIA). The IT Minister showcased opportunities for global investors, and invited Singapore industry to invest in the State. The Association responded positively.

14 PN

**O S O P :**

As part of the 'One Station One Product' (OSOP) initiative launched by the Ministry of Railways, South Central Railways has allotted an OSOP stall and trolley stand to members of transgender community at newly inaugurated Cherlapally Terminal Station. The stall offers a range of products handmade by them, such as snacks, jute bags, and soaps. The novel initiative of OSOP aims to promote local/indigenous products by providing a market and creating additional income opportunities for marginalised sections of society. About 223 'One Station One Product' stalls are being operated at 205 railway stations across SCR zone,

08 56 PN

**R G KAR VERDICT:**

In West Bengal, a local court in Kolkata today pronounced accused Sanjay Roy guilty of rape-murder of a trainee doctor at the state-run RG Kar Medical College and Hospital. The Additional District and Sessions Court in Sealdah convicted Sanjay Roy, former civil volunteer at the hospital, under sections of the Bharatiya Nyaya Sanhita that deal with rape, murder, and causing death. The court will pronounce Roy's sentence day after tomorrow. The case pertains to a trainee doctor who was found dead in seminar hall of RG Kar Medical College and Hospital in Kolkata on August 9, last year. The case was probed by the CBI following a High Court order. 08 T:29 NSD

**KGS EP-II**
**18-01-2025**
**IRAN-JUDGE KILLED**

In Iran, two judges were killed in a shooting attack today at the Supreme Court building in Tehran. State media reported that three Supreme Court judges were targeted. Two were killed on the spot, and one other judge was injured. According to media reports, the attacker killed himself immediately after carrying out the shooting. The motive for the attack remains unclear. A

preliminary police investigation revealed that the assailant had no pending case in the Supreme Court and was not a client of the branches headed by the two judges.

**<><><>NET/GK/1645 HRS**

**KGS** **EP-II**

**18-01-2025**

**BCCI- ICC SQUAD**

The BCCI announced the 15-man squad for the upcoming ICC Champions Trophy 2025 and the ODI series against England. Kuldeep Yadav, Jasprit Bumrah and Mohammed Shami have been named in India’s squad. India will play three bilateral ODIs against England on February 6, 9, and 12 before the team flies to Dubai for the Champions Trophy, which begins on February 19. India are in Group A in the Champions Trophy and begin their campaign against Bangladesh on February 20, after which they play Pakistan on February 23 and New Zealand on March 2. India will play all their matches in Dubai.

**<><><>NET/GK/1717 HRS**

**P M**:

Prime Minister Narendra Modi today said that the government has furthered rural empowerment by leveraging the power of technology and good governance. Modi delivered this remark after sharing a MyGov India social media post highlighting how Rural Land Digitisation is reshaping the future of agriculture in India. The post discussed that the transformative step has brought transparency, accessibility and empowerment to rural communities by helping to reduce land disputes and improve land management. It added that this has made it easier for rural citizens to claim ownership and rights, shaping the future of farming.

08 NSD